## ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్‌లు, అల్ట్రా సౌండ్ కేంద్రాల తనిఖీ



**ప్రజాపక్షం/కరీంనగర్:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ రిజిస్ట్రేషన్ అథారిటీ తనిఖీ బృంద సభ్యులతో కలిసి కరీంనగర్ పట్టణంలోని పలు " ప్రైవేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్‌లు, అల్ట్రా సౌండ్ కేంద్రాల లను తనిఖీ చేశారు. తనిఖీ సమయంలోవారు నిర్వహించే రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, మరియు కేస్ రికార్డ్స్, సంబంధిత డాక్యుమెంట్స్ అన్ని తనిఖీ చేశారు. డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ అథారిటీ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణ) చట్టం2010 మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ (లింగ ఎంపిక నిషేధం) చట్టం 1994, నిబంధనలు1996 ప్రకారము మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మరియు నర్సింగ్ హోమ్ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ (రిజిస్ట్రేషన్ మరియు నియంత్రణ) చట్టం 2010 ప్రకారము రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలన్నారు లేనిచో జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అట్టి ఆస్పత్రులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆసుపత్రులను బృంద సభ్యుల తనిఖీ సమయంలో ఆయా ఆసుపత్రులకు సంబంధించిన డాక్టర్ల క్వాలిఫికేషన్ల ఒరిజినల్ సర్టిఫికెట్లను మరియు ప్రత్యేక వైద్య నిపుణులైన గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, ఇతర క్వాలిఫైడ్ స్పెషలిస్టుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను పరిశుభ్రతలను వెరిఫై చేయడం జరిగింది. శస్త్ర చికిత్స కాన్పులను తగ్గించాలన్నారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధ,పిఓ డిటిటి డాక్టర్ ఉమాశ్రీ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సనజవేరియా, బాలయ్య, ఇజాక్ పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్ పర్సన్



**ప్రజాపక్షం/జగిత్యాల:** జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఇటీవల సమిండ్ల వాణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బీఎస్ లత, రాజ గౌడ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారుజ జగిత్యాల మున్సిపల్ అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. 12వ వార్డు కౌన్సిలర్ బోయిన్‌పెల్లి ప్రశాంత్ రావు ఉన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు కృషి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని మూసినది డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇట్టి రెడ్డి వెంకటనర్సింహారెడ్డి(ఐఎఎస్) పేర్కొన్నారు. గురువారం జగదేవ్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు. జగదేవ్‌పూర్‌లో ఇంటిగ్రేటెడ్ విద్య సంస్థల కోసం దాతలు ప్రభుత్వానికి ఇచ్చిన 42 ఎకరాలలో విద్య సంస్థల ఏర్పాటు కోసం సిఎం దృష్టికి తీసుకుపోయి పాఠశాలల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. తాను పుట్టిపెరిగిన, తాను చదువుకున్న పాఠశాలల అభివృద్ధిపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికంగా కొనసాగుతున్న కస్తూరిభా పాఠశాలను పది నుండి ఇంటర్ మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసినట్లు గుర్తుజేశారు. కాగా విద్యార్థులు మారుతున్న కాలంకు అనుగుణంగా సాంకేతిక విద్యపై దృష్టి సారించి తమ భవితవ్యం కోసం లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలన్నారు. తన తల్లి జానబాయి జ్ఞాపకార్థం కళాశాల పేరున రూ. 10 లక్షలు పిక్సిడ్‌డిపాజిట్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నాగరాజు, సత్యం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ పద్ధతి ద్వారా డ్రాగన్ ఫ్రూట్

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** రసాయనిక ఎరువులు కాకుండా సేంద్రియ పద్ధతిద్వార డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగుచేస్తున్న రైతు కె. మధుసూదన్ రెడ్డిని సిద్దిపేట జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారిని జి.సువర్ణ అభినందించారు. సిద్దిపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలో సేంద్రియ పద్ధతిద్వార 3 ఎకరాలలో డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగు చేస్తున్న రైతు కె. మధుసూదన్ తోటను జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారిని జి.సువర్ణ గురువారం సందర్శించారు. సేంద్రియ పద్ధతిద్వార డ్రాగన్ ఫ్రూట్ తోటలో అంతర్ పంటగా మునగా, వేరువనగ సాగు చేసి అధిక రాబడి పొందుతునారని సువర్ణ తెలిపారు. అననంతరం మండలంలోని రేబర్తి గ్రామంలో లింగారెడ్డి ఆయిల్ ఫామ్ తోటను సందర్శించారు జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారిని సువర్ణ. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిద్వార డ్రాగన్ ఫ్రూట్ తోటను సాగుచేస్తున్న రైతు కె. మధుసూదన్ రెడ్డిని, ఆయిల్ ఫామ్ తోట ద్వార 17 టన్నుల పంటను తీసిన లింగారెడ్డి, అంతర్ పటలలో సేంద్రియ పద్దతుల్లో అల్లం, క్యారట్, కూరగాయల సాగులను చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అభినందించారు. అలాగే ప్రస్థుతం మామిడిలో పూత దశలో చేపటవలసిన యాజమాన్య పద్దతులను రైతులకు వివరించారు. మామిడిపండు ఈగ నుండి రక్షించే బ్యాగులకి, యంత్రాలకు ఉద్యానవన శాఖ ద్వార సబ్సిడీ ఉందని, రైతులు వినియోగించుకోవాలని జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారిని జి.సువర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ఉద్యాన అధికారిని కౌసల్య, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఇంచార్జీ రాకేష్, ఎఇవో రాజు, డ్రిప్ సిగ్నెట్ అధికారులు సతీష్, నరేశ్ తదితరులు పాల్గోన్నారు.

## 22న ఉమ్మడి గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్ష: శారద వెంకటేశ్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారటీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందేందుకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఈనెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ శారద వెంకటేశ్ తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 5వ తరగతి ప్రవేశ పరీక్షతోపాటు 6నుండి 9వ తరగతి వరకు గల ఖాళీలను కూడా భర్తీ చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 5 నుండి 9వ తరగతి వరకు అడ్మిషన్లు పొందగోరే విద్యార్థులు ఇది వరకే దరఖాస్తు చేసుకున్నారని,హాల్ టికెట్లు ఆన్లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని 22వ తేదీన ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరిగే ప్రవేశ పరీక్ష ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేసుకోవాలని సూచించారు. ఒరిజినల్ హాల్‌టికెట్,ఆధార్ లేదా ఏదైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని, ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోకి ప్రవేశం ఉండదని తెలిపారు.

## డిప్యూటీ మేయర్‌కు ఛాంబర్ కేటాయింపు

# నిబంధనలకు విరుద్ధం

అధికారులు తక్షణమే ఛాంబర్‌ను తొలగించాలి

సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్‌కు ప్రత్యేకమైన ఛాంబర్ ఏర్పాటు చేయడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమని,అధికారులు తక్షణమే ఆ ఛాంబర్‌ను తొలగించాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు కోరారు. గురువారం డిప్యూటీ మేయర్ చాంబర్ ఏర్పాటు చేయవద్దని కోరుతూ డిప్యూటీ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ కు సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రం అందించింది. మున్సిపల్ కార్యాలయాల్లో డిప్యూటీ మేయర్‌కు ఛాంబర్ కేటాయించాలని నిబంధనల్లో ఎక్కడా లేదని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో డిప్యూటీ మేయర్ కు ప్రత్యేకమైన ఛాంబర్ ఏర్పాటు చేయడం వల్ల వివాదాస్పదమయిందని,అక్కడి నుండే అవినీతికి,అక్రమాలకు, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని,అవినీతి రహిత పరిపాలన అందిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బి జెపి నేతలు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుని బిజెపి హయాంలో చేస్తుందంటే అవినీతికి ఆజ్యం పోయడమేనని సురేందర్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి అధికారులు డిప్యూటీ మేయర్‌కు ఛాంబర్ కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత శాఖపైఅధికారులకు, మున్సిపల్ శాఖ చూస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తామని సురేందర్ రెడ్డి తెలిపారు. నగరంలో నగర పాలక మేయర్ ప్రథమ పౌరుడని ఒక మేయర్‌కే మున్సిపల్ లో చాంబర్ ఉండాలని మిగతా కార్పొరేటర్లు అందరూ ఒకే స్థాయి వ్యక్తులని ఇది కాదని బిజెపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. నగర పాలక మేయర్ స్థానం గద్దెనెక్కి వారం కాకముందే బిజెపి తప్పుడు విధానాలకు వెళుతుందని గతంలో డిప్యూటీ మేయర్ ఛాంబర్ ఏర్పాటు పట్ల బిజెపి తీవ్రంగా వ్యతిరేకించిన మాట మరిచిపోయారా అని వారు ప్రశ్నించారు. ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బీర్ల పద్మ, గామినేని సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇచ్చిన హామీలు అమలు కాకుంటే ఎక్కడికక్కడ నిలదీయాలి

'సుడా' చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. డైవర్ట్ పాలిటిక్స్, డ్రామా పాలిటిక్స్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్, నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు మల్లిఖార్జున రాజేందర్, గంట శ్రీనివాస్, వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డిలతో కలిసి ఆర్‌అండ్‌బిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి, బిఆర్‌ఎస్ రహస్య ఒప్పందం చేసుకుని ప్రజల దృష్టి మళ్లించడానికి కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లతో క్యాంపు పెట్టుకుంటే ఆగమేఘాల మీద ఇండింపెండెంట్‌లకు బిజెపి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని నరేందర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఎండి చాంద్, ఎండి లయక్, ముల్కల కవిత, జ్యోతిరెడ్డి, వీర దేవేందర్, బషీర్, భారీ, కీర్తి కుమార్, హనీఫ్, ఫజల్, జమీల్, యోనా, నర్సింహారెడ్డి తదితరులున్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం మేయర్



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నూతనంగా ఎంపిక కాబడిన రామగుండం మేయర్ మహంకాళి స్వామి ,డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎండీ. ముస్తఫా,గట్ల రమేష్, వడ్లూరి రవి,గడ్డం రమ శ్రీనివాస్, చిదురాల నాగరాజు,ధూళికట్ట సతీష్, నాయకులు దాసరి విజయ్, అజయ్ సింగ్,కుడిదెల శివ, కారెంగుల సురేష్,సన్నీ, గుడికందుల రవి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం పిహెచ్‌సిని జిల్లా వైద్యాధికారి తనిఖీ



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఓపి రిజిస్టర్ ఎన్‌సిడి రిజిస్టర్ ఫార్మసీ స్టోర్‌లను పరిశీలించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులతో వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాదారణ కాన్పులను పెంచాలని సూచించారు. ఆరోగ్య మహిళ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట డిటిటి ఉమాశ్రీ, మండల వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, సంధ్యారాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భాస్కర్ సిబ్బందిలు ఉన్నారు.

## ఆయిల్‌పామ్ సాగు నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం

సన్నకారు రైతులను ఆయిల్‌పామ్ సాగు చేసేలా ప్రోత్సహించాలి

కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిఎం కిసాన్ ఫార్మాసి రిజిస్ట్రీ 100శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ వారిగా ఎడిఎలు, క్లస్టర్ వారిగా ఏఓ, ఏఈఓలు తరుచు ప్రణాళిక ప్రకారం చేస్తూ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గురువారం సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బీమాలో రైతు మరణించిన తర్వాత 3 రోజుల్లో డెత్ రికార్డు. 7 రోజుల్లో క్రైమ్ అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఆలస్యం చేయవద్దని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతు నేస్తం కార్యక్రమానికి రైతు వేదికల నుండి ఎఈఓ లాగ్ ఇన్‌లో హాజరుకావాలని తెలిపారు. ఈసంవత్సరం 6వేల ఎరకాల లక్ష్యానికి, 3259ఎకరాలు గుర్తించటం, 1366 ఎకరాలు డ్రిప్ డిడి ఎకరాలు. 1893 ఎకరాలు ప్లాంటింగ్ పెట్టినట్లు తెలిపారు. అయిల్‌ఫామ్ సాగు ఖరీఫ్‌లో అనుకున్నంత వేగంగా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు కేటాయించిన లక్ష్యాన్ని అనుగుణంగా రైతులను గుర్తించి వారితో డిడిలు కట్టించటం. పిట్టింగ్, ప్లాంటింగ్‌లను వెంటవెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్‌ల వారిగా సన్నకారు రైతులతో సమావేశం నిర్వహించి అయిల్‌ఫామ్ వైపు మళ్లించాలని,వారికి ఉన్న అపోహాలు తొలగిస్తూ ఆయిల్‌ఫామ్ సాగు అత్యంత లాభాదాయకమని వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ, పలువురు రైతులు ఆయిల్‌ఫామ్ పంటలను క్షేత్ర స్థాయిలో చూపించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయిల్‌ఫామ్ సాగులు మొదటి 3,4 సంవత్సరాల పాటు ఆదాయం కోసం వివిధ అంతర పంటలు వేసుకోవచ్చునని, ఏలాంటి చీడ, పీడాఆయిల్ ఫామ్ సాగులో వ్యవసాయ,ఉద్యానవన ఆయల్ ఫైడ్ అధికారులతో సమన్వయంతో అనుకున్నంత లక్ష్యాన్ని చేరుకోవాలని విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసమీక్షలో జిల్లా వ్యవసాయాధికారి స్వరూప, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్:** జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో గురువారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా అని చేస్తానని, ఎన్నికల వరకే రాజకీయాలు తర్వాత గ్రామల అభివృద్ధి ముఖ్యమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. సన్న వడ్లకి 500 బోనస్ దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాలలో నాణ్యమైన విద్య భోజనం వసతులు కల్పిస్తున్నాం. డైట్ కాస్మొటిక్ ఛార్జీలలను పెంచడం జరిగిందని, పేద మధ్యతరగతి ప్రజల పక్షాన రై తుల పక్షాన ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగుతుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలోఅంగన్వాడి భవనం మహిళ సంఘం భవనం సిసి రోడ్డు, సంఘ భవనాల నిధులకు వినతులు అందజేశారని నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా కొంత ఇబ్బంది ఉన్న అన్ని పనులకు నిధుల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. నెలకు 6 వేల కోట్ల బ్యాంక్ రుణాలు చెల్లిస్తూ మొదటి వారంలో ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి వనిత ఆనంద్ రెడ్డి ఉప సర్పంచ్ దుమల సుమన్, ఎంపీడీవో ర మాదేవి, ఎమ్మార్వో వరందన్, ఎంపిఓ రవి బాబు, ఎఈ రాజమల్లయ్య, జిల్లా, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రా జేందర్, మాజీ సర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు విజయ్, స్వరూప, రాజేందర్, రాజీ రెడ్డి, విజయ, సర్పంచులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కలెక్టర్ పమేలా సత్పతి





**ప్రజాపక్షం/కరీంనగర్:** వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమని అన్నారు. అందువల్ల ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల పాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలని అన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు.

**పీఎం శ్రీ పెండింగ్ బిల్లులపై సమీక్ష**

జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు,విద్యాధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పకీరు కొండాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గురువారం గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హాజరై తహసిల్దార్ వరప్రసాద్, ఎంపిడిఓ చిప్ప గణేష్‌తో కలిసి నూతన ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎల్ల శ్రీనివాస్, ఆర్మూర్ నరేందర్, తోకల తిరుపతి, మారుతి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి

కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ప్రజాపక్షం/కోరుట్ల:** కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం 5లక్షల రూపాయలు అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్‌పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించారు.గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీలు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే ఐకేపి సహకార సంఘాల ద్వారా రుణాలు పొందాలని అన్నారు. దశలవారిగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పలు మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి ఇళ్ల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి గృహప్రవేశం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: జువ్వడి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని టిపిసిసి నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు గురువారం సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో మంజూరైన నిధులతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన ప్రారంభించారు. గ్రామంలో ప్రజా సౌకర్యార్థం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాతకాల మానస కిరణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ జిల్లా అధ్యక్షుడు కిసాన్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, కొత్త ధాంరాజు సర్పంచ్ లింబాద్రి వివిధ గ్రామాల సర్పంచ్లు ,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## పోలీస్ జాగిలాలను అభినందించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాకు కేటాయించిన రెండు పోలీస్ జాగిరాలను ఎస్‌పి రోహిత్ రాజ్ అభినందించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ రెండు నెలల పాటు ఐఐటిపి మొయినాబాద్‌లో ట్రైనింగ్ పూరి చేసుకుని జాగిలాలు సైనీ, లైకాలు జిల్లాకు చేరుకున్నాయని చెప్పారు. పేలుడు పదార్థాలను గుర్తించడంలో ఈ జాగిలాలు ప్రత్యేక శిక్షణ పొందాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్‌ఐ లాల్ బాబు, ఎంటిఒ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ సభ్యురాలు పాలడుగు సుశీల మృతి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సిపిఐ సీనియర్ సభ్యురాలు ప్రజానాట్య మండలి కళాకారిణి పాలడుగు సుశీల (100) గురువారం మృతిచెందారు. సుశీల చిన్నతనం నుంచి ప్రజానాట్య మండలిలో పాటలు పాడేవారు. ప్రజానాట్య మండలి కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొన్నారు. ఇటీవల సిపిఐ శత వసంతాల సందర్భంగా ఆమె పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. ఆమె మృతి పట్ల సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోటు కళావతి, ఏపూరి లతాదేవి తీవ్ర సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోటు కళావతి, గిరిజన సమాఖ్య నాయకుడు బోడ వీరన్న తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం మామునూరు క్లస్టర్ నందు గురువారం ప్రకృతి వ్యవసాయంపై




రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఎడిఎ స్వర్ణ విజయచంద్ర పాల్గొని మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి జీవశక్తి పెరుగుతుందని, నీటి నిలువలు, మట్టి నాణ్యత మెరుగుపడుతుందని, ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని, పంటకు మంచి గిరాకీ ఉంటుందని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయానికి జీవ ఎరువులు, వర్మీ కంపోస్ట్, గోమూత్రం, పుల్లటి మజ్జిగ, బ్రహ్మాస్త్రం, ద్రవ జీవామృతం, దశపర్ధిక అస్త్రం, నీమస్త్రం, అగ్ని అస్త్రం ఆధారిత శ్రీప్రకరకాలు వాడాలని చెప్పారు. ఈ కార్యక్రంలో మండల వ్యవసాయాధికారి బోయినపల్లి సాయి, శివ, కృషి వికాస్ కేంద్రం శాస్త్రవేత్త ఫణిశ్రీ, మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు తలుపురెడ్డి నాగిరెడ్డి, ఎఇఒ గోపి, రైతులు పాల్గొన్నారు.

## అత్యాచార చట్టాలపై అవగాహన కల్పించాలి: ఎస్‌పి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పాఠశాల, కళాశాల స్థాయి విదార్థులకు పోక్సో అత్యాచార చట్టంపై అవగాహన కల్పించాలని ఎస్‌పి రోహిత్ రాజ్ సూచించారు. ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించి భరోసా కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. పోక్సో కేసుల దర్యాప్తులో శాఖల మధ్య సమన్వయం చేయడం బాధితులకు సమగ్ర సహాయం అందించడం వైద్య పరీక్షలను వేగవంతం చేయడం వంటి అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రేమ పేరుతో ఇంటి నుండి వెళ్లిపోతున్న ఘటనలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బాలుర కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిట్ లీగల్ సెల్ అథారిటి కార్యదర్శి బి రాజేందర్, డిఎస్‌పి మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్‌పి ఆదినారాయణ, ఆర్ఎంఒ డా చైతన్య, డిప్యూటీ డిఎం హెచ్ఒ ప్రసాద్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, డిఇఓ నాగలక్ష్మీ, ఐటి సెల్ ఇన్స్‌పెక్టర్ రాము, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ లైన్, సఖీ, స్వధార్ సెంటర్లు, ఉమెన్ హబ్ ప్రతినిధులు, భరోసా సెంటర్ బృందం, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన




**ప్రజాపక్షం/వైరా :** వైరా మండలం ఓలని రెబ్బవరం గ్రామంలో మల్బరీ పంట సాగు, పట్టు పురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఎస్‌బి శాస్త్రవేత్త డాక్టర్ భువన హాజరై మల్బరి పంటను చేపట్టి పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నట్లు వివరించారు. సదస్సులో పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాధారణంగా వచ్చే రోగాలు, వాటి నివారణ చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ మల్బరీ తోటల నిర్వహణ, పట్టు పురుగుల పెంపకం విధానం, పట్టు గూళ్ల తీతకు సంబంధించిన ముఖ్య సూచనలు రైతులకు తెలియజేశారు. ఖమ్మం పట్టు పరిశ్రమ ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ మల్బరీ సాగు, పట్టు పురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలు, సబ్సిడీ పథకాల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఉద్యానవన అధికారి ఆకుల వేణు, సహాయ పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు తదితరులు పాల్గొని రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించారు.

## సిఎం కప్ పోటీలకు భీమవరం విద్యార్థులు

**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** ఈనెల 20వ తేదీ నుండి 23వరకు నల్గొండ జిల్లాలో జరిగే సిఎం కప్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీల్లో వివిఆర్ పాఠశాల భీమవరం విద్యార్థినిలు గుండు రాధిక, పమ్మి ఉస్మిత, తల్లపురెడ్డి సంజన పాల్గొంటారని హెచ్ఎం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు అభినందనలు తెలిపారు

# కళ తప్పిన ప్రకృతి వనాలు..

కెసిఆర్ సర్కారులో ఊరికొకటి ఏర్పాటు
ప్రభుత్వం మారడంతో పట్టింపు కరువు
ప్రజాధనం వృథా, పర్యవేక్షణ గాలికి..




**ప్రజాపక్షం/జూలూరుపాడు :** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే ఉద్దేశంతో పల్లెలో గత ప్రభుత్వం ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో పల్లె, ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా కనిపిస్తోంది. సరైన నిర్వహణ, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రకృతి వనాలు ఏడారిని తలపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో 24 గ్రామ పంచాయితీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీలో ఉన్న పల్లె పకృతి వనాలు కళ తప్పిన పల్లె ప్రకృతి వనాలుగా మిగిలిపోయాయి. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనాన్ని కల్పించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది. వాటి నిర్మాణానికి లక్షలు ఖర్చు చేసింది. మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టింది. కానీ నేడు కాంగ్రెస్ హయాంలో క్షేత్రస్థాయిలో పల్లెల్లో ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా మారింది. లక్షలు ఖర్చుచేసి నిర్మించిన పల్లె పకృతి వనాలను వృథాగా వది లేశారు.

**గ్రామాల్లో కరువైన ఆహ్లాదం..**
బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పల్లె ప్రకృతి వనాల్లో సరైన నిర్వహణ, అధి కారుల పర్యవేక్షణ లేక నేడు ఎడారిలా మారాయి. మొక్కలు దెబ్బ తినకుండా కంచెలు, బోర్డులు ఏర్పాటు చేశారు. తప్పా సంరక్షణకోసం నీరు పోయడం విస్మరించారు. కనీసం ఎండిపో యిన మొక్కల స్థానంలో వేరే మొక్కలు నాటకపోవడంపై ఆరోపణలు వెల్లు వెత్తుతు న్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో పల్లె పకృతి వనాలు ఏర్పాటు చేశారు. లక్షలు ఖర్చుచేసి పల్లెప్రకృతి వనాలు ఏర్పాటు చేసినప్పటికీ అధికారులు నిర్వహణను గాలికి వదిలేశారు. కొన్ని పల్లెప్రకృతి వనాల్లో చుట్టూ వేసిన కంచెలు పోల్లు విరగకొట్టడంతో పశువులు, మేకలు సంచరిస్తున్నాయి. మరికొన్ని పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు అందక ఎండిపోయాయి. పల్లె ప్రకృతి వనాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంచాయ తీలకు అందించిన ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో ట్రాక్టర్లకు డీజిల్ కొరత ఉండటంతో ట్యాంకర్లు మూలనపడేశారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు చొరవ తీసుకొని పల్లెప్ర కృతి వనా లపై దృష్టి సారించాలని జూలూరుపాడు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేడు బాధ్యతలు చేపట్టనున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్

**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. అదేవిధంగా కౌన్సిలర్లు కూడా వారి బాధ్యతను చేపట్టనున్నారు. దానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయం నందు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చైర్మన్ ఛాంబర్‌ను సుందరంగా తీర్చిదిద్దారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ అవసరం

కలెక్టర్ జితేష్ వి పాటిల్

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ప్రమాదాల నివారణకు, మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసిలో సంబంధిత అధికారులతో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కలను తొలగించి రోడ్డు పూర్తిగా కనిపించేలా చూడాలని, ప్రధాన రహదారిపై గుంతలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిక శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగ చిన్నారుల విజయాలు స్ఫూర్తిదాయకం : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** దివ్యాంగ చిన్నారుల విజయాలు సమాజంలోని ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన దివ్యాంగ పిల్లల రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వివిధ విభాగాల్లో మొత్తం 16 మంది విద్యార్థులు పాల్గొనగా 11 మంది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లా గౌరవాన్ని నిలబెట్టారు. ఈ సందర్భంగా వారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శరీరక పరిమితులను అధిగమిస్తూ ధైర్యంగా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవడం గర్వంగా ఉందన్నారు. దివ్యాంగ చిన్నారుల విజయాలు సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేయడంతో పాటు ప్రశంసా పత్రాలను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మీ, సెక్టోరియల్ అధికారులు ఎస్ కె సైదులు, ఎస్ సతీష్ కుమార్, సమ్మిళిత శిక్షకుల సిద్దయ్య, శ్రీరామ్, రామారావు, పద్మావతి, శుభాకర్, నాగలక్ష్మీ, జానకి, నాగశ్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే ఆదినారాయణ



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. గురువారం అశ్వారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య కుటుంబాల మహిళల వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని పథకాలు ఆ కుటుంబాలకు అండగా నిలిస్తున్నాయన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక విధంగా లబ్ధి చేకూర్చటానికి నిరంతరం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్‌చైర్మన్ జూపల్లి రమేష్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు తదితరుల పాల్గొన్నారు.

**సిసి రోడ్డుకు శంకుస్థాపన :**
అశ్వారావుపేట మండల కేంద్రంలోని రింగ్ రోడ్డు సెంటర్ వద్ద రూ.90లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రింగ్ రోడ్డు సెంటర్‌లో తరచుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే ఈ పనులు ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత వాహనదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను నాణ్యతగా చేపడుతున్నామని, మండల కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్‌చైర్మన్ జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

వ్యవసాయ సంచాలకుడు సతీష్



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** తిరుమలాయపాలెం మండలంలోని రైతులంతా రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కూసుమంచి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారామరెడ్డి తో కలిసి పరిశీలించారు. దమ్మాయిగూడెం, ఏలువారిగూడెం, బీరోలు, రాజారం, బచ్చోడు, గ్రామంలో జరుగుతున్న రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించి ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు సతీష్ మాట్లాడుతూ ప్రతి రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించుకోవాలని తద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయం సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఎరువులు విత్తనాలు అన్ని రైతు గుర్తింపు కార్డు పొందిన వారికే అందించబడతాయని సూచించారు. అనంతరం తిరుమలాయపాలెం, బీరోలు, రాజారం, గ్రామాల్లో యూరియా పంపిణీ పరిశీలించారు. వేసవిలో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించి అధిక దిగుబడి సాధించడానికి మెలుకువలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి, ఎఇఒలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రేణుకా చౌదరి విరాళం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా కేంద్ర గ్రంథాలయానికి రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. గ్రంథాలయ ప్రహరీ గోడ నిర్మాణం, అభివృద్ధి కోసం ఆమెను కోరగా స్పందించి ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తన వంతు బాధ్యతగా ఈ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో గ్రంథాలయానికి భద్రత పెరడంతో పాటు పాఠకులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యదర్శి కె. కరుణ కుమారి హర్షం వ్యక్తం చేస్తూ రేణుకా చౌదరి ఉదారతకు కొత్తగూడెం ప్రజలు, పాఠకులు రుణపడి ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథపాలకురాలు జి మణిమృదుల, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల విజయగాథ..ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం




**ప్రజాపక్షం/సత్తుపల్లి :** నిన్నటిదాకా కారు డ్రైవర్‌గా, గ్యాస్ డెలివరీ బాయ్‌గా జీవనం సాగించిన షేక్ హకీమ్, మున్సిపాలిటీలో పంప్ ఆపరేటర్‌గా పనిచేసిన జగన్నాథం శ్రీనులు, ఇద్దరూ ఈరోజు ప్రజాప్రతినిధులుగా కౌన్సిలర్ పీఠంపై కూర్చున్నారు. ఇది కేవలం వ్యక్తిగత విజయం కాదు, సామాజిక మార్పుకు సంకేతమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. వీరి గెలుపు వెనుక ప్రజల నమ్మకం ఎంత ఉందని, అంతే స్థాయిలో సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు డా. మట్టా రాగమయి దయానంద్ చేసిన ప్రోత్సాహం కూడా అంతే ఉందంటున్నారు మండల ప్రజలు. రాజకీయ రంగం సంపన్నులు, పెద్ద కుటుంబాల వారికే పరిమితమన్న భావనను వీరి కృషి చెరిపేసిందని, సామాన్యుల్ని ముందుకు నడిపిస్తూ ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దడంలో వీరి పాత్ర రాబోయే రోజుల్లో కీలకంగా మారుతుంది. ప్రజాస్వామ్యంలో అధికారం డబ్బుకి కాదు, నమ్మకానికి చెందిందని హకీమ్, శ్రీనులు నిరూపించారు. తమ కష్టపడి సంపాదించిన జీవన అనుభవంతో ప్రజల సమస్యలను దగ్గరగా చూసిన వీరు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించారు. అందుకే ఓటర్లు వారిపై విశ్వాసం ఉంచి వీరిని వారికి నాయకులుగా ఎన్నుకున్నారు. వీరిరువురి విజయం నేటి యువతకు మార్గదర్శంగా మారాలని, రాజకీయాల్లో ప్రవేశించాలంటే పెద్ద నేపథ్యం అవసరం లేదని, సేవా భావం ఉంటే ప్రజలే నాయకత్వాన్ని అప్పగిస్తారని జగన్నాదం శ్రీను, షేక్ హకీంలు నిరూపించారు.

## వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం



**ప్రజాపక్షం/మణుగూరు :** మణుగూరు మండలంలోని రామానుజవరం నుండి కొత్త మల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఈతరువాయి వాగు పై సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులను పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వంతెన నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన శాసనసభ్యులు, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణంలో ఎటువంటి లోపాలు లేకుండా, వంతెన బలంగా మరియు దీర్ఘకాలం నిలిచేలా ఉండాలని సూచించారు.వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల మధ్య రాకపోకలకు ఈ వంతెన ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అధికారులు పనులను వేగవంతం చేసి గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో జలగం వెంగళరావు పార్క్

కోట్లు వెచ్చించినా కనిపించని ఫలితం
అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా పార్క్



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణ శివార్లలో హైవేకు ఆనుకొని ఉన్న జలగం వెంగళరావు పార్క్ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, నేడు నిర్లక్ష్యానికి గురైంది.ఈ పార్క్ కంటే పక్కనున్న శ్మశానం అందంగా కనిపిస్తుందంటున్నారు పట్టణ ప్ర జలు, ప్రజా సంఘాలు. ప్రజలకు విశ్రాంతి, ఆహ్లాదం కలిగించే లక్ష్యంతో నిర్మించిన ఈ పార్క్ ప్రస్తుతం నిర్వీర్యంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్వ ర్గీయ జలగం వెంగళరావు పేరుతో ప్రతిష్టాత్మకంగా ఏర్పా టు చేసిన ఈ పార్క్ అభివృద్ధికి గత ప్రభుత్వంలో భారీగా నిధులు మంజూరు చేయబడ్డాయి. అయితే పనుల నాణ్య త, నిర్వహణ లోపాలు కారణంగా ఖర్చు చేసిన నిధులు గంగలో పోసిన పన్నీరు మాదిరిగానే మిగిలిపోయాయని ప్రజలు విమర్శిస్తున్నారు. వాకింగ్ ట్రాక్‌లు పాడైపోయాయి, పార్క్‌లో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌లు నిరుపయోగంగా మారాయి. గతంలో పిల్లలు, పెద్దలతో కళకళలాడిన పార్క్ నేడు కళావిహీనంగా మారిపోయి డంపింగ్ యార్డ్ లా మారిపోయింది.లైటింగ్ వ్య వస్థ నిలిచిపోయింది, అనే క లైట్లు పనిచేయకపోవడంతో, రాత్రి వేళలో ఈ పార్క్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతుందని స్థానికులంటున్నారు. లక్షలు వెచ్చించి తెచ్చి నాటిన పూలు, పం డ్ల మొక్కలతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే పలు అం దమైన మొక్కలు సైతం పర్యవేక్షణ లేక తనువు చాలించాయి.

**ప్రణాళికా లోపమా..? పర్యవేక్షణ లేకపోవడమా..?**
కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చు చేసినప్పటికీ ఫలితాలు కనిపించకపోవడం పరిపాలన వైఫల్యానికి నిదర్శనమని ప్రజలు పేర్కొంటున్నారు.గత ప్రభుత్వంలో పార్క్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి ప్రారంభించినప్పటికీ సమగ్ర ప్రణాళిక లేకపోవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవటంతో పార్క్ అభివృద్ధి ముందుకు సాగలేదు. ఆ సమయంలో గేదెలు మేపేందుకు పార్క్ ను ఉపయోగించారు. దీంతో రూ.కోట్ల నిధులు పక్కదారి పట్టాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధునాతన ఓపెన్ జిమ్ నిర్మాణం పార్క్‌లో ఉండటంతో పాటు, చిన్నారులకు ఊయలలు, జారుడు బల్లాలు తదితర చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపోదించే ఆట వస్తువులు ఇక్కడ ఉండేవని, నేడు అవన్ని తుప్పు పట్టి ఎందుకు పనికిరాకుండా పోయాయని వాటి కోసం లక్షలు వెచ్చించిన గత పాలకులు, వాటి సంరక్షణను గాలికొదిలేశారనే విమర్శలు లేకపోలేదు. స్వర్గీయ జలగం వెంగళరావు పేరుతో ఏర్పాటు చేసిన పార్క్ శిధిలావస్థకు చేరుకోవటం బాధను కలిగిస్తుందని పలువురు నాయకులంటున్నారు.

**నూతన పాలకవర్గంపై ప్రజల ఆశలు...**
ప్రస్తుతం ఉన్న మున్సిపల్ పాలకవర్గం ఈ పార్క్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.సమగ్ర అభివృద్ధి ప్రణాళికపారదర్శక నిధుల వినియోగంనిరంతర నిర్వహణ వ్యవస్థఅమలు చేస్తేనే పార్క్ తిరిగి తన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

